# విశాల భారతి

తెలుగు దినపత్రిక

11-12-2025

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 341


## ఫోన్ ట్యాపింగ్ కేసు..
# సుప్రీంకోర్టు అసహనం

- తెలంగాణ రాజకీయాలక్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు
- కేసు దర్యాప్తు సాగుతున్న తీరుపై సుప్రీం ధర్మాసనం అసహనం
- ఇంకా ఎంతకాలం దర్యాప్తు కొనసాగిస్తారంటూ ప్రశ్నించింది
- నిందితుడు ప్రభాకర రావు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ
- దర్యాప్తుకు సహకరించడం లేదని వివరించిన న్యాయవాదులు
- ప్రభాకర్ రావుకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ గతంలో ఆదేశించింది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు సాగుతున్న తీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంకా ఎంతకాలం దర్యాప్తు కొనసాగిస్తారంటూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ వెంకటరత్నం ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర రావు బెయిల్ రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 3లో..

## మజ్లిస్ కోసమే జీహెచ్ఎంసీ విస్తరణ

- జీహెచ్ఎంసీ విస్తరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆరోపణ
- రాజకీయ స్వలాభం కోసమే విస్తరణ చేస్తున్నారని విమర్శలు
- మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమే అన్నారు
- జీహెచ్ఎంసీని కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకెళ్తుంది
- అయితే ఇప్పటికే అనేక వార్డుల్లో మౌలిక సదుపాయాలు లేవు
- ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయమని పేర్కొన్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** జీహెచ్ఎంసీ విస్తరణ నిర్ణయాన్ని ఇప్పటికీ బీజేపీ వ్యతిరేకిస్తున్నదని.. దీని వెనుక ఉన్నది ప్రజాప్రయోజనం కాదని.. రాజకీయ స్వలాభం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం ఆయన బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని ఈ విస్తరణ అని తెలుస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జీహెచ్ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నదని.. ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు

మిగతా 3లో..



# ఓటుకు వేళాయే..!

*తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. మొత్తం మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. తొలి దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 11, గురువారం నాడు జరగనుంది. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి విడత ప్రచారానికి గడువు మంగళవారం సాయంత్రంతో ముగిసింది. గురువారం జరగబోయే పోలింగ్ కోసం ఇప్పటికే మండల కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బాక్సులు పంపించారు. బుధవారం వీటిని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికలను పర్యవేక్షించనున్నారు.మూడు విడతల్లో జరిగే స్థానిక పంచాయతీ ఎన్నికల కోసం మొత్తం 10 వేలకు పైగా కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నారు.*

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది

- మొత్తం మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- తొలి దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 11
- దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి
- వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికలను పర్యవేక్షించనున్నారు
- ఎన్నికల కోసం ప్రభుత్వం రూ.175 కోట్లు కేటాయించింది
- మొత్తం 395 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి
- 3,836 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తొలి విడతలో 3 వేలకు పైగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించాలి. ఎన్నికల పోలింగ్ పూర్తయిన వెంటనే కౌంటింగ్ మొదలు పెట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ముందు సర్పంచ్, వార్డు మెంబర్లను ప్రకటించాలి. ఆ తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టాలన్నారు. అయితే ఈసారి గ్రీన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈసీ తెలిపింది. ఇదిలా ఉంటే పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రేవంత్ సర్కార్.. రూ.175 కోట్లు కేటాయించింది. దీనిలో ఇప్పటి వరకు రూ.100 కోట్ల మేర నిధులు మంజూరు అయ్యాయి. ఈ మొత్తాన్ని ఇప్పటికే జిల్లాల్లో ఎన్నికల నిర్వహణ ఆఫీసర్ల ఖాతాల్లో జమ చేశారు. అలానే పోలింగ్ కేంద్రాల వారీగా ఎంపీడీవోల ఖాతాల్లో కూడా నిధులు జమ అయ్యాయి. మిగిలిన రూ.75 కోట్లను కూడా ఒకటి, రెండు రోజుల్లో విడుదల చేస్తారని అధికారులు తెలిపారు. అయితే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఈ నిధులు సరిపోవని.. మరో 50 కోట్ల వరకు అవసరం ఉంటుందని.. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారని తెలుస్తోంది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడింది. దీనిలో 5 చోట్ల అసలు నామినేషన్ దాఖలు కాలేదు. మరో 395 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇవి మినహా మిగిలిన 3,836 సర్పంచ్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడతలో మొత్తం 13,127 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. మొదటి విడతలో మొత్తం 37,440 వార్డులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 149 చోట్ల నామినేషన్లు వేయలేదు. వార్డుల్లోనూ రికార్డు స్థాయిలో 9,331 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 27,960 వార్డు స్థానాలకు పోలింగ్ జరగనుంది. వార్డులకు 67,893 మంది బరిలో ఉండడం గమనార్హం.

మిగతా 3లో..

## ఓయూ అభివృద్ధికి
# రూ.1000 కోట్లు

- ఉస్మానియా యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు
- ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు
- తెలంగాణ భవిష్యత్‌కు పునాది వేసేది ఓయూనే అన్నారు
- ఇక్కడికి రావాలంటే ధైర్యం కాదని, అభిమానం ఉండాలన్నారు
- ఓయూకు 108 ఏళ్లు చరిత్ర ఉందన్నారు సీఎం రేవంత్
- మలి దశ తెలంగాణ ఉద్యమం నడపడంలో ఓయూ కీలకపాత్ర
- ఓయూ నుంచి ఎందరో విద్యార్థులు నక్సలిజం వైపు వెళ్లారు

02



# నెహ్రూ, ఇందిరా ఓటు చోరీకి పాల్పడ్డారు

**పార్లమెంట్‌లో అమిత్ షా వర్సెస్ రాహుల్ గాంధీ**

- ఈవీఎంలు, ఓట్ చోరీపై తీవ్రమైన చర్చ
- ఓట్ చోరీ, ఈవీఎంలపై రాహుల్ గాంధీ ఆరోపించారు
- అందుకు అమిత్ షా కౌంటర్ ఇచ్చారు
- మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు
- షా ఓట్ చోరీ గురించి సభలో షా సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఓటు చోరీ వ్యవహారంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం ఒక్కసారిగా వేడెక్కాయి. లోక్‌సభలో రాహుల్ గాంధీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఓటు చోరీపై చర్చకు రావాలంటూ అమిత్ షాకు లోక్‌సభ విపక్ష నేత రాహుల్ సవాల్ విసిరారు. అయితే సవాల్‌కు అమిత్ షా గట్టి కౌంటర్ ఇచ్చారు. లోక్‌సభలో ఎస్ఐఆర్‌పై చర్చకు అమిత్ షా భయపడుతున్నారని రాహుల్ అన్నారు. తొలిసారి ఈసీకి పూర్తి ఇమ్యూనిటీ ఇచ్చారని, హర్యానాలో 19 లక్షల నకిలీ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఓట్ల చోరీ వ్యవహారంలో తన ఆరోపణలకు సమాధానం ఇవ్వగలరా? చర్చకు సిద్ధమా? అని రాహుల్ డిమాండ్ చేశారు. దీనికి అమిత్ షా స్పందించారు. తాను ఎప్పుడు మాట్లాడాలో ఎలా మాట్లాడాలో ఎవరూ నిర్ణయించలేరని తెలిపారు. వాళ్లకు సహనం ఉండాలని చెప్పారు. అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతానని స్పష్టం చేశారు. ధైర్యంగా ఉండాలని, రాహుల్ ఓటు చోరీ పేరిట హైడ్రోజన్ బాంబు వేశారని, హర్యానాలో నకిలీ ఓటర్లు ఉన్నారని అంటున్నారని తెలిపారు. కానీ ఎలాంటి నకిలీ ఓటర్లు లేరని తేల్చిచెప్పారు. నెహ్రూ హయాంలోనే ఓటు చోరీ జరిగిందని అమిత్ షా ఆరోపించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు మెజారిటీ

మిగతా 2లో..



## తెలంగాణ చోర్ రేవంత్ రెడ్డి

- గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ప్లాప్ అయిందని హరీశ్ రావు ఆరోపణలు
- గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యింది
- విజన్ డాక్యుమెంట్ లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు
- సమ్మిట్ పెట్టింది రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కోసమే
- సమ్మిట్ పేరుతో రియల్ ఎస్టేట్ స్కాంకు తెర లేపారు
- 1.78లక్షల కోట్ల పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్న
- హైదరాబాద్ బేస్డ్ ఫార్మా కంపెనీలు ఏపీకి తరలిపోయాయి

02

# మెస్సీతో 'సై' @రూ.150 కోట్లు

- హైదరాబాద్ చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది
- లియోనల్ మెస్సీతో కూడిన ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నారు
- ఒక జట్టుకు సీఎం రేవంత్, మరో జట్టుకు మెస్సీ సారథ్యం
- ఈ మ్యాచ్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి
- 25 నిమిషాల పాటు మెస్సీ సాకర్ క్యాంప్ నిర్వహిస్తారు

02




# నన్ను టార్గెట్ చేస్తావా..!

- జాగృతి జనంబాట కార్యక్రమం దూకుడు పెంచింది
- కల్వకుంట్ల కవిత ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు
- ఐదు రోజులపాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు
- ఎమ్మెల్యే కృష్ణారావు తనపై చేసిన విమర్శలపై స్పందించింది
- ఆరోపణకు డాక్యుమెంట్లతో సహా సమాధానం ఇస్తా అన్నారు
- ప్రజలు వినిపిస్తున్న ప్రతిదాన్ని గమనిస్తున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి మార్గాలు కనుగొనే లక్ష్యంతో.. తెలంగాణ జాగృతి చేపట్టిన 'జాగృతి జనంబాట' కార్యక్రమం ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో దూకుడు పెంచింది. ఈ కార్యక్రమాన్ని కల్వకుంట్ల కవిత ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ఐదు రోజులపాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తూ, విద్య, వైద్యం, మౌలిక వసతులు, ప్రజా సమస్యలు, ఇళ్లపట్టాలు అన్నింటినీ పరిశీలించేందుకు కవిత బృందంతో కలిసి ఫీల్డ్ లెవెల్ లోకి దిగారు. జాగృతి అధ్యక్షురాలు

మిగతా 2లో..



# మెస్సీతో 'సై' @ రూ.150 కోట్లు

- హైదరాబాద్ చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది
- లియోనల్ మెస్సీతో కూడిన ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నారు
- ఒక జట్టుకు సీఎం రేవంత్, మరో జట్టుకు మెస్సీ సారథ్యం
- ఈ మ్యాచ్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి
- 25 నిమిషాల పాటు మెస్సీ సాకర్ క్యాంప్ నిర్వహిస్తారు
- ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అనేది పూర్తిస్థాయిలో ప్రైవేట్ కార్యక్రమం
- ఆట కోసం మెస్సీ రూ.150 కోట్లు వసూలు చేస్తున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రాక్టీస్ చేసేందుకు రూ5.కోట్లతో ఏర్పాట్లు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ మహానగరం మరో చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది. ఫుట్‌బాల్ ప్రపంచ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగస్వామ్యంతో కూడిన ఫ్రెండ్లీ మ్యాచ్ డిసెంబర్ 13న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఓవైపు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుండగా, మరోవైపు ఈ ఫుట్‌బాల్ ఈవెంట్ నగరానికి మరింత గ్లోబల్ గుర్తింపును తీసుకురానుంది. ముఖ్యంగా, స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జట్టుకు సారథ్యం వహించనుండటంతో ఈ మ్యాచ్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫుట్‌బాల్ అభిమానులు సహా సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సైతం ఈ అద్భుతమైన ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రోగ్రాం వివరాల విషయానికి వస్తే, లియోనల్ మెస్సీ డిసెంబర్ 12వ తేదీ రాత్రి కోల్‌కతా చేరుకుంటారు. ఆ తర్వాత, 13వ తేదీ మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఆయన 200 మంది సిబ్బంది బృందంతో కలిసి హైదరాబాద్‌కు చేరుకుంటారు. అదే రోజు రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ఉప్పల్ స్టేడియంలో ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌తో పాటు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. ఈవెంట్‌లో ప్రధానంగా, వివిధ రంగాల సెలబ్రిటీలతో ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహిస్తారు. ఇందులో రెండు జట్లు తలపడతాయి - ఒక జట్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మరో జట్టుకు సాక్షాత్తూ మెస్సీ సారథ్యం వహిస్తారు. ఆట తర్వాత, యువ ప్రతిభావంతులను ప్రోత్సహించే ఉద్దేశంతో మెస్సీ మాస్టర్ క్లాస్ ప్రోగ్రాం నిర్వహిస్తారు. ఇది యంగ్ ఫుట్‌బాలర్స్‌కు ఒక అపురూపమైన అవకాశం. అంతేకాకుండా, పిల్లలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా 25 నిమిషాల పాటు మెస్సీ సాకర్ క్యాంప్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల అనంతరం, స్టేడియంలో పెనాల్టీ షూట్ అవుట్ నిర్వహణతో పాటు, చివరిగా ప్రేక్షకులను అలరించేందుకు మ్యూజికల్ కాన్సర్ట్ కూడా ఉంటుంది. ఈ మెస్సీ టూర్ వల్ల ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో సాకర్ (ఫుట్‌బాల్) క్రీడ బాగా అభివృద్ధి చెందుతుందని, యంగ్‌స్టర్స్‌కు సాకర్ పట్ల ఆసక్తి పెరుగుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు ఒక అదనపు విలువగా పరిగణిస్తున్నారు. ఏర్పాట్ల విషయంలో ఎటువంటి లోటు లేకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి, భద్రత, వసతులను అడిగి తెలుసుకున్నారు. అభిమానులు నిర్ణీత సమయం కంటే ముందే స్టేడియంలోకి చేరుకోవాలని ఆయన సూచించారు.

ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అనేది పూర్తిస్థాయిలో ప్రైవేట్ కార్యక్రమం. మెస్సీని భారత్‌కు రప్పిస్తున్నది బెంగాల్‌కు చెందిన ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ప్రతినిధులు. ఢిల్లీ, ముంబై, కలకత్తాకు మెస్సీ వస్తున్నాడు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కేరళకు వెళ్లాల్సి ఉండె. కానీ, కేరళ ప్రభుత్వం, స్థానిక స్పాన్సర్లు చివరి నిమిషంలో తమకు ఆసక్తి లేదని చెప్పడంతో అక్కడ జరగాల్సిన ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ రద్దయ్యింది. ఇదే సమయంలో ఓ కార్యక్రమానికి ముంబై వెళ్లిన రేవంత్‌కు అక్కడ ఓ కీలక వ్యక్తి 'మెస్సీ ఇండియాకు వస్తున్నాడు.. కేరళలో ఆయన ప్రోగ్రాం రద్దయ్యే అవకాశం ఉన్నది. మీరు పెడితే బాగుంటుంది' అని చెప్పి బెంగాల్‌లోని ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థను పరిచయం చేశాడు. ఆ మేనేజ్‌మెంట్ సంస్థ కేరళలో రద్దయ్యే ఆటకు అనుకోకుండా రేవంత్‌రెడ్డి ముందుకు రావడంతో ఎగిరి గంతేసి ఒప్పుకొన్నది.నాడు వారాల కిందే నిర్ణయం. భారత్‌కు మెస్సీ రావడం మూడు నెలల క్రితమే ఫిక్స్ అయితే తెలంగాణకు రావడం మాత్రం మూడు వారాల కిందటే నిర్ణయమైంది. తెలంగాణకు, ఫుట్‌బాల్‌కు పెద్దగా సంబంధం లేదు. మన రాష్ట్రంలో ఆ ఆటను చాలా తక్కువ మంది ఆడుతారు. క్రీడలను ప్రోత్సాహించేందుకు అనుకుంటే అత్యంత జనాదరణ ఉండే క్రికెట్, జాతీయ క్రీడ హాకీ వంటివాటి ప్రమోషన్‌ను చేపట్టాలి. మొదటి నుంచీ రేవంత్‌కు ఫుట్‌బాల్‌పై మక్కువ ఉన్నట్టు సన్నిహితులు చెప్తుంటారు. తనకు నచ్చిన క్రీడను రాష్ట్రం నెత్తిపై రుద్దాలని సీఎం భావిస్తున్నారని, అందుకే మెస్సీని తీసుకొస్తున్నాడన్న క్రీడాకారుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మెస్సీ హైదరాబాద్‌కు రావడం ఖరారు కాగానే స్వయంగా సీఎం ప్రకటన చేశారు. ఆయనే ఓ ఫుట్‌బాల్ జెర్సీ, ఫుట్‌బాల్ షూస్ వేసుకొని ఆట ప్రాక్టీస్ మొదలు పెట్టారు. దీంతో అధికారులు ఆయన ఇంటికి సమీపంలోనే, మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ ఫుట్‌బాల్ గ్రౌండ్ సిద్ధం చేశారు. రాత్రికి రాత్రే టర్ఫ్ వేశారు. దీనికి రూ.5 కోట్లు ఖర్చు చేశారు. ఫ్లడ్‌లైట్లు కూడా ఏర్పాటు చేశారు. ఆ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఇతరులు ఆడకుండా ప్రత్యేక సెక్యూరిటీతో బందోబస్తు కల్పించారు. సీఎం కోసం ప్రత్యేకంగా స్పైక్స్ ఉండే ఫుట్‌బాల్ షూస్ తెప్పించారు. సీఎంతోపాటు ఆయన చుట్టూ ఉండేవారు కూడా ఇదే అదనుగా అదే ఖాతాలో తెప్పించేసుకున్నారు.

దేశస్థాయిలో మెస్సీ పర్యటనకు జేఎస్‌డబ్ల్యూ, అదానీతో సహా అనేక కంపెనీలు స్పాన్సర్లుగా ఉండేందుకు ముందుకు వచ్చాయి. మెస్సీ మన దేశానికి వచ్చి ఇక్కడ ఫుట్‌బాల్ ఆడేందుకు రూ.వంద నుంచి 150 కోట్లు వసూలు చేస్తున్నారు. భోజన వసతి ఏర్పాట్లకు ఆయా రాష్ట్రాల్లో స్థానిక స్పాన్సర్లను కోల్‌కతాకు చెందిన ప్రధాన ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఎంపిక చేసింది. మన రాష్ట్రానికి వచ్చేసరికి రాష్ట్ర ప్రభుత్వమే స్పాన్సర్ చేయాలని నిర్ణయించుకున్నది. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఖర్చు చేస్తున్నది. ఇప్పటి వరకు ఒక్క మెస్సీకే 70 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైంది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి ఈ నిధులను మెస్సీ టూర్‌కు మళ్లించినట్టు సమాచారం. రాష్ట్రంలోని ఓ అతిపెద్ద ఇంజినీరింగ్ కంపెనీ, మరో ఇన్‌ఫ్రా, రియల్‌ఎస్టేట్ కంపెనీలతో కూడా స్పాన్సర్ చేయిస్తున్నారు. మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం నుంచే వెళ్లనున్నది.

ఇంత చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఉపయోగంలేదు. మెస్సీ ఇక్కడ ఆడే ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు సంబంధించిన సొమ్ము మొత్తం కోల్‌కతాలోని ప్రధాన ఈవెంట్ కంపెనీకి వెళ్తుంది. ఆ కంపెనీ ఉప్పల్ స్టేడియంలో 35 వేల టికెట్లు అమ్ముకుంటున్నది. ఒక్కో టికెట్ ధర రూ.పదివేలకు పైగానే పలుకుతున్నది. గరిష్ఠ టికెట్ ధర రూ.30 వేల దాకా ఉన్నది. ఇక స్టేడియంలో కోల్‌కతా ఈవెంట్ సంస్థ స్పాన్సర్లకు హోర్డింగ్‌లు, డిస్‌ప్లే బోర్డులు అమ్ముకుంటున్నది. ఆ ఆదాయం కూడా వాళ్లకే వెళ్తుంది. దీంతోపాటు మెస్సీతో ఫొటో దిగాలంటే ఒక్కో ఫొటోకు రూ.9 లక్షల 97 వేలుగా ధర నిర్ణయించింది. దీనికి అదనంగా జీఎస్టీ కూడా పెట్టింది. అంటే మెస్సీతో ఫొటో దిగేవారు రూ.12 లక్షల దాకా చెల్లించుకోవాల్సి ఉంటుం ది. ఫొటోతో పాటు మెస్సీ సంతకం చేసిన టీ షర్ట్ కూడా అందజేస్తారు. ఇలా మొత్తం 150 మందితో మెస్సీ హైదరాబాద్‌లో ఫొటోలు దిగనున్నారు. ఈ మొత్తం సొమ్ము ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థకే చెందుతాయి. ఇలా తక్కువలో తక్కువగా రూ.15 కోట్లు వస్తాయి. మెస్సీ రాక కోసం రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో కూడా ఒక ఈవెంట్ సంస్థను గుర్తించారు. రాష్ట్రంలో గతంలో ఐటీ శాఖలో కీలకంగా వ్యవహరించిన ఓ అధికారికి అత్యంత సన్నిహితంగా ఉండే సంస్థకే ఇప్పుడు కూడా ఈవెంట్ రైట్స్ ఇచ్చారు. సాంస్కృతిక శాఖతో సహా అనేక విభాగాలున్నా ఈ సంస్థకే ఈవెంట్ మేనేజ్‌మెంట్ బాధ్యతలు అప్పగించారు.

# నన్ను టార్గెట్ చేస్తావా..!

**( మొదటిపేజీ తరువాయి )**

కవిత బోయిన్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. స్కూల్ అభివృద్ధి కోసం చేపట్టిన మన ఊరుమన బడి కార్యక్రమంలో కొన్ని పనులు పూర్తయ్యాయని, అయినప్పటికీ ముఖ్యమైన అవసరాలైన కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవని గుర్తించారు. ఈ లోపాలను జాగృతి తరపున తాము భర్తీ చేస్తామని కవిత హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను స్కూల్‌లో విలీనం చేసినప్పటికీ, అక్కడ హెల్పర్ల కొరత ఉన్నట్లు స్థానికులు వివరించడం నేపథ్యంలో, ఆ సమస్యను కూడా తమ స్థాయిలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడిన కవిత, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు తనపై చేసిన విమర్శలపై స్పందిస్తూ, ఆయన నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఆయన ఫ్రస్ట్రేషన్‌ను బయట పెడుతోంది అని పేర్కొన్నారు. తనపై చేసిన ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సహా త్వరలోనే ప్రెస్ మీట్ పెట్టి సమగ్ర సమాధానం ఇస్తానని తెలిపారు. తన వ్యాఖ్యలు రాజకీయ దాడి కాదని, కేవలం కూకట్ పల్లి ప్రజలు పదేళ్లుగా.. ఎదుర్కొంటున్న సమస్యలనే గుర్తు చేసానని స్పష్టం చేశారు. ప్రజలు వినిపిస్తున్న ప్రతిదాన్ని గమనిస్తున్నారు. ఎవరు ఏ ఉద్దేశంతో మాట్లాడుతున్నారో తెలుసుకుంటున్నారు అని ఆమె అన్నారు. అదే విధంగా, ఇళ్ల పట్టాల సమస్యలు ఉన్నవారిని కూడా కలిసిన కవిత, జాగృతి ఒక సంస్థగా తమ వంతు సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పాలక పక్షం కూడా, ప్రతిపక్షం కూడా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని, అందుకే జాగృతి ప్రజల గళంగా ముందుకు వచ్చిందని కవిత పేర్కొన్నారు. మంచిని మంచిగా చెడును చెడుగా చెబుతాం.. నిజం మాటే మాట్లాడుతాం అని ఆమె పేర్కొంది.మాజీ ఎంపీగా పనిచేసిన సమయంలో తాను నిజామాబాద్‌కే పరిమితం అయ్యానని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రజల అసలు సమస్యలు ఏమిటో తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు.

మంగళవారం కూకట్ పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కవితకు కౌంటర్ ఇచ్చారు. కవిత బీఆర్ఎస్ పార్టీని భ్రష్టుపట్టించడానికి సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కల్పిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్



రావును, కేటీఆర్ ను జైలుకు వెళ్లేలా లేని పోనీ నిందలు వేస్తుందని అన్నారు. కేసీఆర్ మర్యాద కోసం ఇన్ని రోజులు ఊరుకుంటున్నామన్నారు. ఉద్యమంలో అసలు కవిత ఎక్కడ ఉందన్నారు. లిక్కర్ మాఫీయాతో చేతులు కల్పి జైల్లో చిప్పకూడు తిన్నావంటూ ఎద్దేవాచేశారు. నీ చరిత్రను గల్లి నుంచి ఢిల్లీ దాకబైటకు తీస్తామన్నారు. తమనపై కబ్జాలు అంటున్న కవిత.. బంగారం దుకాణాలు, షాపింగ్ మాల్స్, ఎక్కడ భూములు కబ్జాలు పెట్టావో బండారం బైటపెడ్తామంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. బాలానగర్‌లో కవిత భర్తకు సంబంధించిన కబ్జాల చిట్టా ఉందని ఓవర్‌ల్యాప్ ల్యాండ్‌ను పార్టీ పేరు చెప్పుకొని క్లియర్ చేసుకున్నారని ఆరోపించారు. పార్టీ పేరుతో 36 ఎకరాల భూమిని దోచుకున్నారని ఫైర్ అయ్యారు. కవిత అత్తింట్లో నెగ్గలేక ఇక్కడ లేనిపోనీ డ్రామాలు ఆడుతుందని ఇలాంటి కుక్కల్నిచాలా మంది చూశామంటూ కూడా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సీరియస్ అయ్యారు. గాంధీ లాంటి కేసీఆర్ గారిని చూసి ఇన్నిరోజులు భరించామిన ఇక మీదట తాట తీస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కవిత వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు

- ఉస్మానియా యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు
- ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు
- తెలంగాణ భవిష్యత్‌కు పునాది వేసేది ఓయూనే అన్నారు
- ఇక్కడికి రావాలంటే ధైర్యం కాదని, అభిమానం ఉండాలన్నారు
- ఓయూకు 108 ఏళ్ల చరిత్ర ఉందన్నారు సీఎం రేవంత్
- మలి దశ తెలంగాణ ఉద్యమం నడపడంలో ఓయూ కీలకపాత్ర
- ఓయూ నుంచి ఎందరో విద్యార్థులు నక్సలిజం వైపు వెళ్లారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ భవిష్యత్‌కు పునాది వేసేది ఓయూ అని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇక్కడికి రావాలంటే ధైర్యం కాదని, అభిమానం ఉండాలన్నారు. ఓయూపై తను చెప్పలేనంత అభిమానం ఉందన్నారు. దేశంలోని అతి పురాతనమైన చరిత్ర కలిగినది ఉస్మానియా యూనివర్సిటీ అని, 108 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ఓయూకు వెళ్లే ముందు పుస్తకాలు చదవాలని కొంతమంది తనతో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అది చదివి ప్రిపేరై మాట్లాడలని సలహా ఇచ్చారన్నారు. కానీ ఆ అవసరం లేదని, ఈ వర్సిటీ గురించి తన మనసులో అనుకున్నదే చెప్పాలనుకున్నట్లు వివరించారు. ప్రజా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీని రెండోసారి సందర్శించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నా తమ్ముళ్లున్న యూనివర్సిటీకి రావడానికి తనకు ధైర్యం ఉందన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమం నడపడంలో ఓయూ కీలకపాత్ర పోషించిందన్నారు. ఫామ్ హౌస్‌లో సంపాదించుకున్న వాటాలను విద్యార్థులు అడగడం లేదని, సమాన అవకాశాలు ఇవ్వాలని మాత్రమే కోరారన్నారు. ఈ వర్సిటీని కాలగర్భంలో కలపాలని కొంతమంది ప్రయత్నించారని తెలిపారు. పేదరికం చూడటానికి మెర్సిడెస్ బెంజ్ కారులో రాలేదన్నారు. తాను గుంటూరులో చదువుకోలేదని, తెలంగాణలోని మారుమూల పల్లెటూరులో చదువుకున్నానని గుర్తు చేశారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో దళిత, బహుజన వర్గాలతో కలిసి పెరిగానని, తాను ప్రభుత్వం పాఠశాల, కాళాశాలల్లోనే చదువుకున్నారని వివరించారు. తనకు గొప్ప భాష రాకపోవచ్చు.. ప్రజల మనసు చదవడం తనకు వచ్చన్నారు. తెలంగాణ వస్తే స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు వస్తాయని విద్యార్థులు భావించారని అన్నారు. విద్యార్థులు రాజకీయ పార్టీలో ఉచ్చులో పడొద్దని, మంచిగా చదువుకోవాలన్నారు. నాయకుల మోచేతి నీళ్లు తాగే ఆలోచనలు చేయవద్దన్నారు. వ్యవసాయం తెలిసినవాడిని ఉత్తమాటలు చెప్పనన్నారు. తెలంగాణకు పట్టిన చీడకు ఏ మందు కొట్టలో తనకు తెలుసన్నారు.

తనకు ఇంగ్లీష్ రాదని అనుకుంటున్నారని.. చైనా, జర్మనీ, జపాన్ వాళ్లకు ఇంగ్లీష్ రాదన్నారు. మానవత్వం, మనసు ఉండాలని, అందుకు ఇంగ్లీష్ అవసరం లేదన్నారు. భాష అనేది కమ్యూనికేషన్ కోసం మాత్రమేనని, నాలెడ్జ్ కాదన్నారు. ఇంగ్లీష్ రాదని ఎవరూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవాల్సిన అవసరం లేదన్నారు. యూనివర్సిటీలో నైపుణ్యం ఉన్నవారికే ఉద్యోగాలన్నారు. ఉస్మానియా అంటే క్వాలిటీ విద్యకు అడ్రస్ గా ఉండాలన్నారు. ఓయూ అభివృద్ధికి ఇప్పుడు వెయ్యి కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను తాను అర్థం చేసుకున్నానని, మా ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఏదైనా పేదలు, నిస్సహాయుల్ని దృష్టిలో పెట్టుకుని ఉంటుందన్నారు. జయ జయహే గీతాన్ని గతంలో తొక్కిపెట్టాలని చూస్తే, మేం వచ్చాక రాష్ట్ర గీతంగా ప్రకటన చేశామన్నారు.

ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో పోరాటాలు వచ్చాయని, సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య దొరలపై పోరాడారని సీఎం గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చిందని, ఉద్యమాన్ని ఉస్మానియా వర్సిటీ నుంచే విద్యార్థులు ప్రారంభించారని తెలిపారు. ఓయూ నుంచి ఎందరో విద్యార్థులు నక్సలిజం వైపు వెళ్లారని అన్నారు. జార్జిరెడ్డి, గద్దర్ వంటి వీరులను ఓయూ తెలంగాణకు అందించిందని కొనియాడారు.

దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్నారని, 10 ఏళ్లలో ఎవరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. వంద ఎకరాల్లో మీ ఫాంహౌస్‌లు వచ్చాయని, కానీ దళితులకు భూములు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. భూములు ఉన్న వారు కూడా వెనుకబాటు తనంతో బాధపడుతున్నారని, కుటుంబంలో ఎవరికి చదువు లేకపోవడం వల్లవాళ్లకు వెనుకబాటు తనంతో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వంతో పోలిస్తే ప్రైవేట్ పాఠశాలల్లోనే ఎక్కువ మంది చదువుతున్నారని, నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించాలని కృషి చేస్తున్నామని, విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్నిదని వివరించారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ. 1000 కోట్లు విడుదల చేసింది. వాటిలో విశాల రోడ్స్, పార్క్స్ , వాకింగ్, సైకలింగ్ ట్రాక్స్, కాలేజ్, హాస్టల్ , భోజనశాల, జిమ్, క్రీడా ప్రాంగణాలు నిర్మాణాలు జరగనున్నాయి. హెరిటేజ్ పార్క్, బహుళ జీవ వైరుధ్య పార్క్, శిల్పాలు ఏర్పాటు చేయనుంది. అలాగే అమర వీరల స్మారక జ్యోతి ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చింది. దీనిపై విద్యార్థులతో చర్చించి వారి సలహా మేరకు ఫైనల్ చేయనుంది ప్రభుత్వం.



# తెలంగాణ చోర్ రేవంత్ రెడ్డి

- గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయిందని హరీశ్ రావు ఆరోపణలు
- గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యింది
- విజన్ డాక్యుమెంట్ లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు
- సమ్మిట్ పెట్టింది రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కోసమే
- సమ్మిట్ పేరుతో రియల్ ఎస్టేట్ స్కాంకు తెర లేపారు
- 1.78లక్షల కోట్ల పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్న
- హైదరాబాద్ బెస్ట్ ఫార్మా కంపెనీలు ఏపీకి తరలిపోయాయి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025పై మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు.పెట్టుబడుల కట్టుకథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ధ్వజమెత్తారు.విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు...దాన్ని చేరుకునే మిషన్ లేదు... విజన్ డాక్యుమెంట్ కాదు, 'విజన్ లెస్' డాక్యుమెంట్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణను కొల్లగొడుతున్న చోర్ అంటూ మండిపడ్డారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు అని మండిపడ్డారు.రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి నువ్వు తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అని ప్రశ్నించారు. అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు



బహిరంగ సవాల్ విసిరారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ బ్లెయిర్,సుబ్బారావు ఇచ్చిన కితాబు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అని హరీశ్ రావు మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్ పో లాగా ఉంది. ఫ్యూచర్ సిటీ వేదికగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో పరువు పోగొట్టుకున్నది. అందాల పోటీల్లాగే ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యింది'అని మాజీమంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు. 'విజన్ డాక్యుమెంట్ లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు. విజన్ డాక్యుమెంట్ ప్రిపరేషన్‌లో కమిట్మెంట్ లేదు. ఆ డాక్యుమెంట్‌కు శాంటిటీ లేదు?. అక్షరాలు, అంకెలు, రంగు రంగుల పేజీలతో అర్థం లేకుండా అల్లిన అబద్ధాలు, అర్ధ సత్యాల 'విజన్ లెస్' డాక్యుమెంట్ అది'అని మాజీమంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'రెండేళ్ల పాలన వైఫల్యాల నుంచి దృష్టి మరల్చడానికి రేవంత్ రెడ్డి చేసిన పీఆర్ స్టంట్ గ్లోబల్ సమ్మిట్‌గా అభివర్ణించారు. 'గ్లోబల్ సమ్మిట్ అని మూడు నెలల నుంచి ఊదరగొట్టారు. 18 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 5వేల మంది విదేశీ ప్రతినిధులు వస్తరు అన్నారు. మంత్రులు పోయి ఒక్కో ముఖ్యమంత్రికి స్వయంగా ఆహ్వాన పత్రికలు అందించారు. కనీసం ఒక్క ముఖ్యమంత్రి రాలేదు .5వేల మంది విదేశీ రిప్రజెంటేటివ్స్ రాలేదు. ఒక్క మీ పార్టనర్ డీకే శివకుమార్ తప్ప. చివరకు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ ఎంపీలు కూడా రాని పరిస్థితి'అని మాజీమంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

'గ్లోబల్ సమ్మిట్ లో గ్లోబల్ రిప్రెజెంటేటివ్స్ కరువయ్యారు. ఆఖరుకు ఎంబీఏ విద్యార్థులను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కోట్ వేసి తెచ్చి కూర్చోబెట్టారు. గ్లోబల్ సమ్మిట్ కాదు అది లోకల్ సమ్మిట్.. అట్టర్ ఫ్లాప్ పొలిటికల్ షో ఇది. ఫార్మా సిటీ భూముల్లో ఫ్యూచర్ సిటీ అని, ఆ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల కోసం గ్లోబల్ సమ్మిట్ అని.. అందమైన కట్టుకథ అల్లినవు రేవంత్ రెడ్డి? బయో స్కోప్ సినిమా చూపించావు?'అంటూ మాజీమంత్రి హరీశ్ రావు సెటైర్లు వేశారు. 'భూముల స్కాం అయిపోయింది. పవర్ స్కాం అయిపోయింది. లిక్కర్ స్కాం అయిపోయింది. ఇప్పుడు ఇగ రియల్ ఎస్టేట్ స్కాం మొదలు పెట్టిండు. రేవంతు గ్లోబల్ సమ్మిట్ పెట్టింది ఫోర్త్ సిటీ వైపు రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కోసమే కానీ, పెట్టుబడుల కోసం కాదు అని అందరికీ అర్థం అయ్యింది'అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

'ఫార్మా సిటీ పక్క భూములు ముందుగానే మీ బినామీలతో కొనిపించి లే అవుట్లు చేసి రెడీగా పెట్టుకున్నావు. ఇప్పుడు అక్కడ గ్లోబల్ సమ్మిట్ అని పెట్టి, ఆ భూములను తెగ నమ్మడానికి ప్లాన్ వేశావు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాం కు తెరతీసావు. పెట్టుబడులు తెచ్చింది లేదు. ఉద్యోగాలు ఇచ్చింది లేదు. రెండేళ్లుగా పెట్టుబడుల పేరిట కట్టు కథలు తప్ప చేసింది ఏం లేదు.'అని మాజీమంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు. '2024 జనవరి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల మంత్రి దావోస్ సమావేశానికి వెళ్లారు. 40,232 కోట్ల పెట్టుబడులు సాధించినం అని, 2,500 ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తయని చెప్పారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి?'అని మాజీమంత్రి హరీశ్ రావు నిలదీశారు.

# నెహ్రూ, ఇందిరా ఓటు చోరీకి పాల్పడ్డారు

**( మొదటిపేజీ తరువాయి )**

వచ్చినా నెహ్రూనే ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. ప్రధాని విషయంలో నెహ్రూ ఓటు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. అలహాబాద్‌లో ఇందిరా గాంధీ ఓటు చోరీకి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. సోనియా భారత పౌరురాలు కాకముందే ఓటేసి ఓటు చోరీ చేశారని మండిపడ్డారు. విపక్షంలో ఉన్నప్పుడు ఏనాడూ తాము ఈసీని తప్పుబట్టలేదన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ క్రమంలో.. కీలక వ్యాఖ్యలు చేసింది కూడా. వరుసగా ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లోనే ఎస్ఐఆర్ జరుగుతోంది. ప్రస్తుతం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండోదశ ఎస్ఐఆర్ కొనసాగుతోంది. దీనిపై పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు వేర్వురుగా పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే ఈ పిటిషన్లను వేర్వేరుగా విచారిస్తున్న సుప్రీం కోర్టు.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతుందని మంగళవారం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియలో భాగమైన బీఎల్ఓలు (బూత్ లెవెల్ అధికారులు), ఇతర అధికారులకు బెదిరింపులు రావడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనలను తమ దృష్టికి తీసుకురావాలని లేకపోతే గందరగోళ పరిస్థితులు ఎదురుకావొచ్చని హెచ్చరించింది. బీఎల్ఓలకు బెదిరింపులు, ఎస్ఐఆర్ ప్రక్రియలో అంతరాయాల గురించి తమ దృష్టికి తీసుకువస్తే.. వారి భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించింది. బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి పరిష్కార మార్గాలను అనుసరిస్తూ.. ఎస్ఐఆర్ జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది.



# ఓటుకు వేళాయే..!



( మొదటిపేజీ తరువాయి )

ప్రజల మన్ననలు పొంది ఎన్నికల్లో ఓట్లు తెచ్చుకోవడమే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థులు ఆపసోపాలు పడుతున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా ఉదయమే ఓటర్ల ఇళ్లను సందర్శిస్తున్నారు. నగదు, మద్యాన్ని వారికి ఎరజూపుతున్నారు. కొన్ని గ్రామాల్లోని తెలివైన ఓటర్లు మాత్రం ఇవన్నీ తాత్కాలికమేనని, సమస్యలను పరిష్కరించేవారికి మాత్రమే ఓటేస్తామని తమ అజెండా చెబుతున్నారు. వీధి దీపాలు వెలగక గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. పలు గ్రామాల్లో అవసరమైనచోట ఇవి లేవు. పండగలు, ఇతర కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే వెలుగులీనుతాయి. తర్వాత వాటిని పట్టించుకునే నాథుడే లేడు. చాలా గ్రామాలకు ఏటా లక్షల విద్యుద్దీపాలు అవసరం. గ్రామాల్లో విద్యుత్ దీపాల వెలుగులుండాలని గ్రామీణులు కోరుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాల్వల(డ్రైనేజీల) నిర్వహణ సరిగా లేదు. పరిసరాల శుభ్రత లేకున్నట్లయితే వ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలకు అనారోగ్యం పాలవ్వడం ఖాయం. కాల్వల నిర్మాణాలకు నిధులు వస్తున్నప్పటికీ ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనం దృష్ట్యా పక్కాగా నిర్మించాలి. ప్రతి 15 రోజులకోసారి కాల్వలు శుభ్రం చేయించాలి. వాటి నుంచి ఎలాంటి దుర్వాసనా రాకుండా బ్లీచింగ్ పౌడర్ లాంటి వాటిని చల్లేవిధంగా చూడాలి. పరిశుభ్రమైన తాగునీరివ్వాలని 100 శాతం గ్రామీణులు కోరుకుంటున్నారు. అపరిశుభ్రమైన నీటిని తీసుకోవడం వల్ల జ్వరాలు, అతిసారం తదితర వ్యాధుల బారిన పడుతున్నామని, లీకేజీలతో సురక్షిత నీరు లభించడం లేదంటున్నారు. నీటి ట్యాంకులను ప్రతినెలా 1వ, 11వ, 21వ తేదీల్లో శుభ్రం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గతదారులు సక్రమంగా లేవు. సీసీ రహదారులు ప్రధాన వీధుల్లో ఉండగా, కాలనీల్లో మట్టిరోడ్లే దిక్కు. దాదాపు 50 శాతం గ్రామాల్లో అంతర్గత రోడ్లు లేవు. 5 జిల్లాల్లో సుమారు 16 వేల కిలోమీటర్లు సీసీ రోడ్లు అవసరమని, వాటిపై దృష్టి సారించాలి. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా చాలా గ్రామాలకు బస్ సౌకర్యం లేదు. అందుబాటులో వ్యక్తిగత వాహనం ఉంటే సరి లేకుంటే కాళ్లకు పని చెప్పాల్సిందే. ఇలాంటి గ్రామాలు రాష్ట్రంలో చాలానే ఉన్నాయి. తమ గ్రామానికి బస్సులు నడపాలని కోరుతున్న గ్రామాలు చాలానే ఉన్నాయి. గ్రామీణ చాలా మంది యువత ఆటల్లో మెరికలే. కానీ, వారికి సరైనటువంటి క్రీడా మైదానాల్లేక నిరాశకులోనవుతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 1500లకు పైగా క్రీడామైదానాలు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ లేక ముళ్లపొదలు పెరిగిపోతున్నాయి. యువతను దృష్టిలో పెట్టుకొని వాటిని వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉంది. పలు జిల్లాల్లో అధికశాతం గ్రామాల్లో ఎక్కువగా పైన వివరించిన సమస్యలే ఉంటున్నాయి. అందువల్ల ఎవరైతే తమ సమస్యలను పరిష్కరిస్తారో వారికే ఎన్నికల్లో సర్పంచ్ పీఠం పట్టం కట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

# మజ్లిస్ కోసమే జీహెచ్ఎంసీ విస్తరణ

( మొదటిపేజీ తరువాయి )

పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగుతుందని చెప్పారు. 69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచ్ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తున్నదని.. కానీ నిజానికి ఇప్పటికే జీహెచ్ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవని, సీవరేజ్ సిస్టమ్ లేదని, మౌలిక వసతులు సరిగ్గాలేవని అన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. విస్తరణతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా సామాన్య రైతుల భూములు ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించకుండా, పబ్లిక్ డొమైన్‌లో వివరాలు షేర్ చేయకుండా ప్రభుత్వం ఈ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతని అన్నారు. కొత్తగా ప్రతిపాదించిన 300



వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉందని.. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైనప్ చేస్తూ.. రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తున్నదని ఆరోపించారు. ఈ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ వారం రోజుల్లో తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. బీఆర్ఎస్ దారిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని చెప్పారు.

ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనుకోవడం మరో పెద్ద అన్యాయమని రాంచందర్‌రావు అన్నారు. దీనిపై బీజేపీ ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసిందని.. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రభుత్వం ప్రకటించిన రూ.5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు ఉన్నాయని.. ఇందులో డొల్ల కంపెనీలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. బీజేపీకి రాజకీయాలు ముఖ్యం కాదని.. ప్రజల అభివృద్ధే ముఖ్యమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతంరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీకరెడ్డి, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జి ఎన్వీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జీహెచ్ఎంసీ వార్డులను 300కు పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో 150 వార్డులు ఉండగా.. 300కు పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవలే నగర పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ వార్డు రీఆర్గనైజేషన్ స్టడీ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం వార్డుల సంఖ్య పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 27 అర్బన్ లోకల్ బాడీల డేటాను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను కమిషనర్ సమర్పించారు. ఈ అధ్యయనం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో చేపట్టింది. జీహెచ్ఎంసీ పరిధిలో పెరిగిన జనాభా, పట్టణ విస్తరణను పరిగణనలోకి తీసుకుని జీహెచ్ఎంసీ చట్టం 1955(సెక్షన్ 8, సెక్షన్ 5) నిబంధనల ప్రకారం కొత్త వార్డుల సంఖ్యను ఖరారు చేసింది. ముద్రణ శాఖకు 500 ప్రతులను అందించాలని కూడా సూచించారు. జీహెచ్ఎంసీలో వార్డుల పునర్విభజన, భవిష్యత్తులో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలకు కీలకంగా మారనుంది. గెజిట్ విడుదల అయిన తర్వాత వారం పాటు అభ్యంతరాలకు అవకాశం ఇవ్వనుంది. ఆ తర్వాత మార్పులు, చేర్పులు చేసి నోటిఫికేషన్ ఫైనల్ చేయనుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకోర్టు అసహనం

( మొదటిపేజీ తరువాయి )

వేసిన పిటిషన్ పై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ కొనసాగించింది. నిందితుడు ప్రభాకర్ రావు దర్యాప్తుకు సహకరించడం లేదని, 5 ఐఫోన్ ల పాస్ వర్డ్ లలో కేవలం రెండింటి రీసెట్ కు మాత్రమే ఆయన సహకరించారి ప్రభుత్వ తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఆ రెండింటిలో కూడా ఎలాంటి డేటా లేదని, మరో మూడు ఐడీలు ఓపెన్ కాలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఇంకా ఏమి డేటా కావాలని కోరుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాదులను ధర్మాసనం ప్రశ్నించింది. కేసు విచారణ జాప్యంపై అసహనం వ్యక్తం చేసింది. విచారణ తిరిగి గురువారానికి వాయిదా వేసింది.

ఈ కేసులో ప్రభాకర్ రావుకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ..అతను దర్యాప్తుకు సహకరించాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని.. అతని బెయిల్ రద్దు చేయాలని సిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ కోర్టుకు తెలిపింది.



డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ హయాంలో ప్రభాకర్ రావు బృందం అప్పటి ప్రభుత్వ పెద్దల కోసం ప్రతిపక్ష రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు, సెలబ్రెటీలు, జడ్జీల ఫోన్లను ట్యాప్ చేసినట్లుగా సిట్ గుర్తించింది. దీనిపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తుంది. విచారణలో భాగంగా పలువురి వాంగ్మూలాలను సైతం సిట్ నమోదు చేసింది.

తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమెరికాలోనే ఉన్న ఆయన.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చారు. ఇప్పటి వరకు యూఎస్‌లో ఉన్న ప్రభాకర్ రావు .. జూన్ 10లోపు విచారణకు హాజరవుతానని పోలీసులకు గతంలోనే తెలిపారు. దీంతో జూన్ 8 ఎమిరేట్స్ ఫ్లైట్‌లో దుబాయ్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రభాకర్ రావుపై లుక్ ఔట్ నోటీసులు ఉండటంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ జరిగింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు విచారణ అధికారికి సమాచారం ఇవ్వగా.. క్లియరెన్స్ వచ్చిన తర్వాతే ప్రాసెస్ మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్‌లోని సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) ముందు ప్రభాకర్ రావు హాజరయ్యారు. ఈ కేసులో ఆయన కీలక సూత్రధారిగా భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావించింది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.


# యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రగతికి పాటుపడాలి

అవకాశవాద, వారసత్వ రాజకీయాలతోనే దేశానికే ప్రమాదకరం

నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్

ఎన్పీపీ యూత్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలకు ఘనంగా స్వాగతం

భరత్ నేతృత్వంలో ర్యాలీ... జాతీయ నాయకులకు భారీ సన్మానం




**హైదరాబాద్, విశాల భారతి :**

దేశంలోని యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రగతికి పాటుపడాలని నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. అవకాశవాద, వారసత్వ రాజకీయాలతోనే ఈ దేశానికి ప్రమాదకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దేశ ప్రగతి కోసం పాటుపడే ప్రతి యువతీ యువకుడు రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని సూచించారు. నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ యూత్ ప్రెసిడెంట్ నిక్కీ నాన్గహలా, పార్టీ నేషనల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్), అరుణాచల్ మాజీ హోంశాఖ మంత్రి పక్నాబాగే బుధవారం హైదరాబాదులో పర్యటించగా, వారికి గవ్వల భరత్ నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, సాంప్రదాయ డప్పు చప్పుల్లతో వారికి బ్రహ్మరథం పట్టారు. రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు నుంచి బాగ్ లింగం పల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభకు తీసుకువచ్చారు. ఈ సమావేశం గవ్వల భరత్ నేతృత్వంలో జరిగింది. సన్మాన కార్యక్రమం ముగిసిన తర్వాత భరత్ సభికులను ఉద్దేశించి మాట్లాడారు. బడుగు, బలహీనవవర్గాలకు చెందిన తాను నేడు ఇక్కడ నిలబడి, మన తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే యువతతో మాట్లాడటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. యావత్ దేశవ్యాప్తంగా తిరుగులేని నాయకుడిగా పీ.ఏ. సంగ్మా జాతీయ స్థాయిలో ఎదిగారని, అటువంటి మహనీయుడు పెట్టిన పార్టీకి తాను రెండు తెలుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహించడం హర్షణీయం అన్నారు. మహనీయుడు పీ.ఏ సంగ్మా సేవలను స్మరించడానికి మనమందమున్నారని తెలిపారు. ఆయన గిరిజనులకైనా, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాన్నే అంకితం చేశారన్నారు. వాస్తవానికి ఈ రోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమని, మన సమాజంలోని ప్రతి వ్యక్తి గౌరవంగా, న్యాయమైన హక్కుల కోసం నిలబడే రోజు అని గుర్తు చేశారు. అయితే, ఈ సమానత్వం కేవలం మాటల్లో ఆగిపోవద్దన్నారు. ప్రతి మనిషి హక్కులు సాధించే వరకు... మనమంతా ఉద్యమం చేయాలని అన్నారు. మార్పు తరంగంగా మారాలని సూచించారు. కాగా, ఈరోజు సమానత్వం ఎందుకింత ముఖ్యమయ్యిందంటే, యువతను భవిష్యత్తు నాయకులుగా కాకుండా కేవలం ఓటు బ్యాంకులుగా దేశంలోని అన్ని పార్టీలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఆ దృష్టికోణాన్ని తిరస్కరిస్తున్నట్టు వివరించారు. విద్యా, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణ, ఉద్యోగులకు సమయానికి రిటైర్మెంట్, ఆరోగ్య ప్రయోజనాలు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ భద్రత, పోలీసులకు సముచిత పని గంటలు, రైతులకు అగ్రికేర్ సపోర్ట్ కేంద్రాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి డీఏ, పీఆర్సీ, మండల స్థాయిలో పేదలకు ఉచిత న్యాయ సలహాల సాయం, కాంట్రాక్ట్ ఉద్యోగుల భద్రత, ప్రైవేట్ ఉద్యోగుల జీతాలు, పని గంటలు, ఒత్తిడి సమస్యల పరిష్కారం కావాల్సిన అవసరం ఉందన్నారు.

**మేఘలయ సీఎం కాన్రాడ్ సంగ్మా ఒక గొప్ప నేతః గవ్వల భరత్ కుమార్**

మనకి ఒక గొప్ప నాయకుడుగా మేఘలయ సీఎం కాన్రాడ్ సంగ్మా దొరికారని నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్ అన్నారు. ఆయన నిజాయితీ, ధైర్యం, ప్రజల కోసం పనిచేసే మనస్తత్వం మన అందరికీ ఒక గొప్ప ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఎన్నాళ్లుగానో అన్యాయం చూస్తున్నామని, అయితే నేడు మన భవిష్యత్తు కోసం యువతే లేవాలని అన్నారు. ఇది మేలుకొలుపు... నేషనల్ పీపుల్స్ పార్టీతో కలిసి నడిచి... మనకు నిజమైన రాజకీయాలు, నిజమైన మార్పు, నిజమైన నాయకత్వం ప్రారంభమవుతుందన్నారు. యువత కేంద్రీకృత సమాజాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అయితే, మన చుట్టూ సమస్యలు ఎన్నో ఉన్నాయని, కానీ వాటిని చెప్పడానికి యువతకు ఒక వేదిక లేదని... అయితే, ఆ వేదిక నేషనల్ పీపుల్స్ పార్టీ అని గుర్తు చేశారు. మన భవిష్యత్తు మనమే రూపుదిద్దడానికి సిద్ధంగా ఉండాలని... ఎందుకంటే "లేచి నిలబడే సమయం వచ్చిందని... మన కోసం మనం సమరం చేసే సమయం వచ్చిందన్నారు. ఎందుకంటే, ప్రజలు... యువత అన్ని కోణాల్లో ఆలోచించాలన్నారు.




## ఓటుహక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, విశాల భారతి :**

తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 11న తొలివిడతలో పంచాయతీల ఎన్నికల సందర్భంగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను బుధవారం కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహారావు, రఘునాధపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



**పాలేరు /తిరుమలాయపాలెం, విశాల భారతి :**

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్ కూటమి సర్పంచ్ అభ్యర్థి బానోత్ విజయ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం గ్రామంలో మిత్రపక్షాల కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలను, పల్లెలను పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్ము వీరబాబు, చిర్ర చిరంజీవి, నేలమర్రి బాబు, కొమ్ము రాఘవులు, సీపీఎం నాయకులు మద్దినేని శ్రీనివాసరావు, నెరసుల వెంకటేశ్వర్లు, కొమ్ము వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే సీపీఐ ఎజెండా

**ఆ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**



**చుంచుపల్లి /లక్ష్మీదేవిపల్లి, విశాల భారతి :**

పేదల సమస్యల పరిష్కారమే సీపీఐ ప్రధాన ఎజెండా అని, కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతి ఎన్నికల సందర్భంగా బుధవారం చుంచుపల్లి మండలం పెనుబల్లి, పెనగడప, అంబెడ్కర్ నగర్, లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరినగర్, తెలగారమవరం, హేమచంద్రాపురం, గడ్డిగుట్ట పంచాయతీల్లో పర్యటించి పార్టీ అభ్యర్థులకు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ.. గ్రామాల్లో పారదర్శక పాలనా సీపీఐ ప్రజాప్రతినిధులతోనే సాధ్యమని, ప్రజలకు వెన్నంటి ఉండేది సీపీఐ ప్రజా ప్రతినిధులేనన్నారు. ప్రతి పథకాన్ని పేదల గడప చేర్చే బాధ్యతాయుత పాలకులపై ఉందన్నారు.

## ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, విశాల భారతి :**


పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాల్లో జరుగుతున్నాయని, వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, ఈడీఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన వైద్యం

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన వైద్యులు
- ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను,సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**పాల్వంచ, విశాలభారతి:** కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలోని నూడుల్స్ పాయింట్ లో మాస్టర్ గా పనిచేసే వెస్ట్ బెంగాల్ కు చెందిన బిశాల్ తమంగ్ గొంతు కోసుకుని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అత్యవసర చికిత్స నిమిత్తం కోసం వరంగల్ ఎంజీఎం కు వెళ్లాలని జిల్లా ఆసుపత్రి వైద్యులు సూచించారు. బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సమన్వయ అధికారి డాక్టర్ జి రవిబాబు తక్షణమే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని చరవాణి ద్వారా ఆపరేషన్ కు ఏర్పాట్లు చేసిన డాక్టర్ జి .రవి బాబు ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి శస్త్ర చికిత్సల విభాగం డాక్టర్లు, సిబ్బంది తక్షణమే చేరుకొని రెండు గంటల శ్రమించి వ్యక్తి ప్రాణాలు కాపాడారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి .రవిబాబు , డాక్టర్ సోమరాజు దొర (జనరల్ సర్జన్), డాక్టర్ రామ్ రాంప్రసాద్, డాక్టర్ ప్రసాద్ (మత్తు వైద్య నిపుణులు), ఆపరేషన్ థియేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి ఐసియు కోసం ప్రత్యేకంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి స్వయంగా డాక్టర్ ప్రసాద్, సహాయక సిబ్బంది నరసింహ వెళ్లి భద్రాచలం ఆసుపత్రిలో ఐసియులో సురక్షితంగా అడ్మిట్ చేసి మానవత్వం నిరూపించిన వైద్యులు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితి నుంచి బిశాల్ తమంగ్ కోలుకున్నారు. దిగ్విజయంగా ఆపరేషన్ పూర్తి చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడినటువంటి డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి.రవిబాబు, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు.

## వివక్షత లేని మానవ సమాజాన్ని నిర్మిద్దాం

- జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయ్ కుమార్
- ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**కొత్తగూడెం, విశాలభారతి:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రేట్స్ అసోసియేట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డాక్టర్ మారెల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తగూడెం హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజ్ ను కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించి మెమ్మెంటోను అందించారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సభలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ మారెల్లి విజయకుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబరు 10న విశ్వమానవ హక్కుల ప్రకటన చేసినన్దువల్ల డిసెంబర్ 10వ తేదీని అంతర్జాతీయ మానవహక్కుల దినంగా జరుపుకొంటున్నామని అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులను తక్షణ పరిష్కారంకోసం కోర్టులతో పాటు మానవ హక్కుల కమిషన్లు ఏర్పాటైనాయి ఐక్యరాజ్య సమితి ఆమోదించిన 'విశ్వ మానవ హక్కుల తీర్మానం' భారత రాజ్యాంగ రచయితల్లో స్ఫూర్తి నింపిందని గుర్తుచేశారు.వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ లక్ష్యం అని అన్నారు.వివక్షత లేని మానవ సమాజాన్ని నిర్మించాలని అందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిలుముల గోపి కిరణ్ ,సంధిబోయిన నాని, సంపత్ ,పట్నం సామంత్ ,తదితరులు పాల్గొన్నారు

## సేవ చేసేందుకు అవకాశం ఇవ్వండి

**11వ వార్డు నుండి మెంబర్ గ పోటీ చేస్తున్న బక్క సులోచన మైపాల్**



**విశాలభారతి, మర్పల్లి:** గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన మధుగు రామేశ్వర్ కత్తెర గుర్తుకు, 11వ వాడు నుండి మెంబర్గా పోటీ చేస్తున్న బక్క సులోచన మైపాల్ కు గ్యాస్ పోయి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని 11వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలకు గురించి వివరించి ప్రజలకు ఓట్లు వేయాలని వేడుకున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే గ్రామం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీర్వాదంతో 11వ వార్డ్ మెంబర్గా గెలిపిస్తే తమ సమస్యలు ఏవి అయినా నేరుగా పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## నేటి నుండి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ

**ఎంపీడీఓ సిటీ జయరాం**



**విశాలభారతి మర్పల్లి:** 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయం మర్పల్లి యందు తేది 11:12:2025 నుండి 12:12:2025 వరకు రెండు రోజుల వరకు పోస్టల్ బ్యాలెట్ను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో సిటీ జయరాం పేర్కొన్నారు.ఉదయం 10.30.గంటల నుండి సాయంత్రం 5:00గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ స్వీకరించడం జరుగుతుందన్నారు.ఉద్యోగులు తమ ఎన్నికల ఆర్డర్ కాపీనీ అప్లికేషనకు జతపరిచి తమ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని సూచించారు.

## ఐదేళ్లు ప్రజా సేవకుడిలా పనిచేస్తా

- అవకాశం కల్పిస్తే.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- కాశీంభౌళి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాడి రాజేందర్ రెడ్డి




**మొయినాబాద్, విశాలభారతి:** బ్యాట్ గుర్తుకు ఓటువేసి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే ఐదేళ్లు ప్రజా సేవకుడిలా పనిచేస్తానని కాశీంబౌళి సర్పంచ్ అభ్యర్థి మాడి విక్రం రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటువేసి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికోసం బ్యాట్ గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాశీంబౌళి గ్రామంను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇస్తూ .. ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

## ఆలయానికి రెడ్డి సంఘం రూ.లక్ష ఆర్థిక సహాయం



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్నగర్లో పునఃనిర్మాణం చేపడుతున్న అమ్మబాయమ్మ అమ్మవారికి ఆలయానికి అదే గ్రామానికి చెందిన యువ చైతన్యరెడ్డి సంఘం రూ.లక్ష ఆర్థిక సహాయం చేసింది. ఈ మేరకు బుధవారం సంఘం సభ్యులు ఆలయ నిర్వహకులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఆలయాల అభివృద్ధికి సంఘం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామంలో ఆలయాలు ఉంటే అందూ భక్తి మార్గంలో ఉంటారని చెప్పారు. దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం అందరి భాధ్యత అని తెలి పారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, ఆలయ నిర్వహకులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే



**నిజామాబాద్, విశాలభారతి:** మండలంలోని గంగారం తండాలో ఇటీవల మరణించిన జర్పుల మోజీరం నాయక్ కుటుంబ సభ్యులను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు. ఆయన అకాల మరణానికి ప్రగాఢ సానుభూతి అందిస్తూ తెలుపుతూ ఆయన మరణం విషయాలను తెలుసుకొని చింతిస్తూ కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు, అలాగే ఎండిసిబి డైరెక్టర్ కోరేపల్లి ఆనంద్ వాళ్ళ అమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వాళ్ళ అమ్మకు ఆత్మ శాంతి కలగాలని పరలోకంలో ఉన్న ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆమె ఫోటోకు నివాళులర్పించారు, అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గట్టు కడారి ఈమధ్య సినాపల్లి నుండి వస్తుండగా రెండు బీచ్ వాహనాలు ఢీకొని ఆయనకు పక్క బొక్కలు విరగడంతో ఈ మధ్యనే హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష



- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ లోకి చేరికలు

**పాల్వంచ, విశాలభారతి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని పలు పంచాయతీలు నాగారం కాలనీ, దంతలబోరా ఎస్సీ కాలనీ, నాగారం,తోగ్గుడెం లలో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత రవాణా, 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం,సన్నబియ్యం ,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ,రైతుల రుణాల మాఫీ,ఎకరానికి రూ.12,000 రైతు భరోసా,సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ,ఆరోగ్యశ్రీ 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు వంటి పథకాలను ప్రజలకు అందిస్తున్నది అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మండల పరిధిలోని పలు పంచాయతీలలో పర్యటన సందర్భంగా నాగారం కాలనీలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కొత్వాల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బోడ మాలి,బోడ వీరన్న, బోడ దుర్గా,బోడ ప్రసాద్,గుగులోతు వీరన్న,తాపర్ల సమ్మయ్య, కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,జెడ్పీ మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్,పాల్వంచ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రసాద్,చౌగాని పాపారావు,తెల్లం మల్లేష్,బానోతు మంచ,భూక్య మంగు,గుగులోతు శంకర్,భూక్య బద్రు,సమ్మయ్య, పోలేబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




**పాల్వంచ, విశాలభారతి:** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో డిసెంబర్ 10, 2025న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంను హ్యుమానిటీస్ విభాగం (చరిత్ర, రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ హక్కులు ప్రతి వ్యక్తి గౌరవప్రదమైన జీవనానికి చాలా ముఖ్యమని, ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు, పోరాటాల అనంతరం మానవ హక్కుల భావన బలపడిందని వెల్లడించారు.1948లో ఈ రోజున ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ను ఆమోదించడం ప్రపంచ చరిత్రలో ఒక మహత్తర ఘట్టంగా పేర్కొన్నారు.ఈ సంవత్సరం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం థీమ్ "మన రోజువారీ అవసరాలు" గా ఉండగా, ఇది మానవ హక్కులు మన రోజువారీ జీవితంలో ఎంత ప్రాథమికమో గుర్తు చేస్తుందని వివరించారు.అలాగే యూడీహెచ్ఆర్ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, సమానత్వం, గౌరవం మరియు వివక్షత లేనితనం వంటి విలువలను పాటించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ వేముల కామేశ్వర్ రావు మానవ హక్కుల చరిత్ర, ఆవశ్యకత, వాటి అంతర్జాతీయ ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యునైటెడ్ నేషన్స్ మానవ హక్కులను ప్రపంచానికి అందించేందుకు ఎన్నో పోరాటాలు జరిగిన విషయాన్ని ఆయన వివరించారు.తరువాత ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మానవ హక్కుల ప్రమాణం చేసి సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ టి. అరుణ కుమారి, నియాజ్ పర్వీన్, డాక్టర్ వి. యేసు రత్నం, డాక్టర్ టి. రమేష్, జి. ధర్మ రావు, తేజశ్విని, లీల సౌమ్య, దీపిక, విమల, కరీమా తబస్సుం, హారిక, వకుళ, ఇ. శ్రీను, షహనాజ్ ఖాన్, వెంకట కృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మదనపల్లి గ్రామంలో ఓరా హోరి ప్రచారం



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలంలోని మదనపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రాస లావణ్య మహేష్ ఎలక్షన్లలో భాగంగా, జోరుగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అధిక సంఖ్యలో మహిళలు గ్రామ అభివృద్ధి కోసం నన్ను గెలిపించండి అని రాస లావణ్య.. మహేష్ రాస లావణ్య అన్నారు. అన్ని రకాలుగా గ్రామంలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలు కు కృషి చేస్తా అన్నారు. మన గ్రామం మొత్తం లో ఏ పనైనా నేను చేయుటకు ముందంజలో ఉంటానని మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి రాస లావణ్య మహేష్ కోరారు. కత్తెర గుర్తుకు ఓటేసి నన్ను గెలిపియండి అని గ్రామ ప్రజలందరికీ అన్నివేళలా పనిచేస్తానని అందులో. మధ్యాహ్నం మదనపల్లి ..గ్రామ ప్రజలకు నమస్కారాలు తెలుపుతూ కోరారు, ఏ సమయంలో అయినా అందరికి అందుబాటులో ఉంటానని, అన్ని విధాలా గ్రామంను అభివృద్ధిలో నడిపిస్తానని సర్పంచ్ అభ్యర్థి వాట్సాప్ లావణ్య మహేష్ కోరారు.

## ఊపందుకున్న పంచాయితీ ఎన్నికల ప్రచారం



**అశ్వారావుపేట,విశాలాభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో పంచాయితీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. గ్రామవ్యాప్తంగా ఎన్నికల వేడి తెరపైకి వచ్చింది. సర్పంచ్ పదవికి గుజ్జుల శ్రీను అభ్యర్థిగా నిలువగా, ఆయనకు ఫుట్ బాల్ గుర్తు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఆయన గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమవుతూ మద్దతు కోరుతున్నారు. ప్రచార కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్వతనేని వరప్రసాద్, సాయిల నర్సి పాల్గొని గుజ్జుల శ్రీను అభ్యర్థిత్వానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పర్వతనేని వరప్రసాద్ మాట్లాడుతూ, “గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేసే వ్యక్తి గుజ్జుల శ్రీను. అభివృద్ధి పట్ల స్పష్టమైన దృష్టితో ముందుకు సాగే నాయకుడికి ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలి” అన్నారు. సాయిల నర్సి మాట్లాడుతూ, “మందలపల్లి గ్రామం అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు సాగాలంటే సేవాభావంతో ఉన్న నాయకత్వం అవసరం. ఆ లక్షణాలు గుజ్జుల శ్రీనులో ఉన్నాయి. ఫుట్ బాల్ గుర్తుకు ప్రతి ఓటు గ్రామ పురోగతికి బలం చేకూరుస్తుంది” అని పేర్కొన్నారు. పంపిణీ చేసిన పత్రాల ద్వారా, అలాగే వ్యక్తిగతంగా ప్రజలను కలిసి, గుజ్జుల శ్రీను తన అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రచారం మరింత వేగం అందుకోనుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ప్రచార యాత్రకు గ్రామస్తులు మంచి స్పందన చూపారు.

## బచారం గ్రామంలో పాము కాటుకు కూలీ మృతి

**ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపుర్మేట్ :** బచారం గ్రామంలో పాము కాటుకు ఓ కూలీ దుర్మరణం చెందిన ఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం —గంజాం జిల్లా ఒడిశాకు చెందిన నారాయణ (50), బచారం గ్రామంలోని జగత్ స్వప్న వెంచర్లో రాడ్ బైండింగ్ పనులు చేస్తూ సహచర కూలీలతో కలిసి అక్కడి శిలాఫ్యాక్టరీ షెడ్లో నివసిస్తున్నాడు. డిసెంబర్ 9వ తేదీ రాత్రి 9 గంటల ప్రాంతంలో కూలీలు అందరు నిద్రించారు.ఆ తర్వాత రాత్రి 11.30 గంటల సమయంలో నారాయణ బయటి ప్రదేశానికి వెళ్లిన సమయంలో పాము అతని కుడి మోకాలిపై రెండు సార్లు కాటేసిందని ఫిర్యాదుదారు కేదార్ నాయక్ పోలీసులకు తెలిపారని ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి వివరించారు. కాటు తగిలిన వెంటనే నారాయణ షెడ్కు చేరి సహచరులకు విషయం చెప్పడంతో, అతన్ని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించినప్పటికీ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి చెప్పారు.

## రూ. 50 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి పద్మశాలిపురం కలిపే రోడ్డు ఆపోసిట్ గ్రేవ్ యార్డ్ ప్రాంతంలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీవరేజ్ డ్రైనేజ్ పైప్ లైన్ వ్యవస్థ పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి హెచ్ఎమ్డబ్ల్యూఎస్ శిలాపలక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు ప్రజలకు అందుబాటు లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా కాలనీ చాలా రోజులుగా దీర్ఘకాలిక సమస్యను శాశ్వత పరిష్కారం కల్పించిన కార్పొరేటర్ గారి బస్తీ వాసూలు మహిళలు సంతోషం తో హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ ని ఆశీర్వదిస్తూ ఘనంగా శాలువ పూల మాలలతో సత్కరించి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, అడికే మహేందర్, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, ఎల్వీ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజ్ కుమార్, రాజవర్ధన్ రెడ్డి, అడికే శివ, రామ రావు, సచిన్ షిండే, రాజేష్, సాయి లక్ష్మి రేణుక మరియు ప్రసాద్ బస్తీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్ విశాల భారతి:** శంషాబాద్ లో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సర్పంచ్ ఎలక్షన్లలో అనుసరించవలసిన ఎన్నికల వ్యూహాలు పార్టీ నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పోషించాల్సిన పాత్ర స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మన ప్రభుత్వ హయాంలో అమలు చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనిసూచించరు. ఓటర్లను కలుసుకోవడం ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటినీ సందర్శించి పార్టీని, అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# చర్లలో కలెక్టర్ విస్తృత పర్యటన

▶ **చర్లలో కలెక్టర్ విస్తృత పర్యటన**

**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:**



జిల్లాలోని చర్ల మండలంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరుపై సమగ్ర సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, మొత్తం మౌలిక సదుపాయాలను పరిశీలించారు. దవాఖానలో కొన్నిచోట్ల చిన్నచిన్న లీకేజీలు, మరమ్మతుల గుర్తించిన కలెక్టర్ తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. అవసరమైన పరికరాలు, అభివృద్ధి పనులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని వైద్య అధికారిని ఆదేశించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్‌ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్‌లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను సవివరంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, సీల్‌లు, స్టాంపులు, ఫారమ్‌లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది హాజరు, డబుల్‌లాక్ సిస్టమ్‌ను పరిశీలించి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆర్.కొత్తగూడెంలోని ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించారు. ఆయన వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, చర్ల ఎంపీడీవో ముత్యాలమ్మ,జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికల ప్రచారంలో వినయ్ కుమార్ రెడ్డి



**నిజామాబాద్, విశాలభారతి:** ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాక్లూర్ మండలం ధర్మోరా గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా పర్యటించి సర్పంచ్ అభ్యర్థి భూమేష్ గారిని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాక్లూర్ మండలంలో ధర్మోరా గ్రామంలో స్థానికసంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఓటర్ మహాశయులను ఆత్మీయంగా కలుస్తూ గ్రామ అభివృద్ధి కొరకై అహర్నిశలు శ్రమించి గ్రామ ప్రజల సుఖసంతోషాల కొరకై పాటుపడుతూ అనునిత్యం ప్రజల బాగోగుల కొరకై పాటుపడే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూమేష్‌కి మీ అమూల్య ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధర్మోరా గ్రామ అభివృద్ధికి నిధులు ఇప్పిస్తానని భీమన్న గుడికి గాని, హనుమాన్ గుడి కి గాని,ఆంధ్ర నగర్ టు ధర్మోర రోడ్ అభివృద్ధికి గానీ ,గోసమల్ల సంఘం బోర్ మోటార్ వేయిస్తానని, కళ్యాణ మండపం కట్టుకోవడానికి ప్రభుత్వ నిధి నుండి 15 లక్షలు వెచ్చిస్తానని డ్రైనేజీ తదితద అభివృద్ధి పనులకి సహకరిస్తానని ధర్మోరా గ్రామవాసుల సాక్షిగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూమేష్‌కి అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో భాగంగా మాక్లూర్ మండల గుంజులి, ధర్మోరా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకులు ప్రజలు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భారీ బందోబస్తు

**పోలీస్ కమీషనర్ వెల్లడి**




**బోధన్, విశాలభారతి:** రెవెన్యూ డివిజన్లో 11 వ తేదీన గ్రామ పంచాయతి ఎన్నికలు నజావుగా జరిగేందుకు గాను అన్ని రకాల పకడ్బందీగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చట్టాన్ని అతిక్రమించేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ముఖ్యంగా గొడవలు సృష్టించే వ్యక్తులపై తమ దృష్టి ఉన్నదని. ప్రజలు పోలీసు శాఖ పట్ల ఎంతో స్నేహ భావంతో నమ్మకంతో ఉంటారని, ఎవ్వరికైనా శాంతిభద్రతలకు సమస్య ఏర్పడితే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైనా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవ్వరయిన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎల్లప్పుడు పోలీస్ వారికి సహకరించగలరని తెలియజేశారు.

## ఎన్నిక ఏర్పాట్లను పూర్తి చేశాం

**మోస్రా తహసిల్దార్**



**నిజామాబాద్, విశాలభారతి:** బాన్సువాడ నియోజకవర్గంలోని మోస్రా మండల కేంద్రంలోని మోస్రా, చింతకుంట ,తిమ్మాపూర్ ,గోవూర్, చే నెంబర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నేడు జరగనున్న(గురు వారం) సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయడం జరిగిందని మోస్ర తహసిల్దార్ బొడ్డు రాజశేఖర్ తెలియజేశారు. మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీలో ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ స్టేషన్లో అన్ని వసతులను కల్పించడం జరిగిందని తహసిల్దార్ తెలియజేశారు. మండల పరిధిలోని 52 ఎన్నికల బూతులు, సిబ్బంది 152 పీవోస్,ఓ,పివోస్, ఉన్నారని తహసిల్దార్ తెలియజేశారు. మోస్రా సామీకృత భవనంలో మండల అధికారులు పనులను సమీక్షిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ టీ.కృష్ణారెడ్డి, సమీకృత భావన ప్రాంగణంలో చేరుకొని సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలోని పోలింగ్ బూతులలో ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందని కలెక్టర్ అన్నారు.

## పోలింగ్ బూతులను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్



**విశాలభారతి:** మొదటి విడత గ్రామ పంచాయతీ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే బోధన్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూతులను నేడు గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానంగా బోధన్ మండలంలోని సాలూరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మరియు సాలురా మండలంలోని జాడి జమాల్‌పూర్, సాలూరా క్యాంప్ , సాలూరా పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ సన్నాహాలు ఎలా జరుగుతున్నాయో సందర్శించారు. పోలింగ్ బూతుల సంబంధించినటువంటి అధికారులతో మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ లలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలనీ తెలిపారు. అధిక ప్రాధాన్యత గల, సున్నిత పోలింగ్ స్టేషన్లలో అదనపు సిబ్బంది ని నియమించిన నేపథ్యం లో అప్రమత్తంగా వ్యవహరించాలి అని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బీఎన్ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని ఆదేశించారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది మర్యాదపూర్వకంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు నిరభ్యంతరంగా ఓటు వేయాలని తెలిపారు.

## పోలింగ్ సామాగ్రిని పరిశీలించిన అదనపు కలెక్టర్



**నిజామాబాద్ విశాలభారతి:** పంచాయతీ ఎన్నికల సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ సామాగ్రిని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించి మండలాల వారీగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మండల ఎన్నికల అధికారులను బస్సుల సౌకర్యాలతో పంపించడం జరిగింది. ప్రతి ఒక్కరు ఇటువంటి లోటు పాటు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**ఖమ్మం, విశాలభారతి:** శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. చింతకాని మండలం రామకృష్ణపురం, పాతర్లపాడు గ్రామంలో బుధవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ఎక్స్‌చేంజ్ కార్నివల్ ప్రారంభించిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్‌నగర్ మండల కార్యాలయ ప్రాంగణంలో హర్షా టయోటా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ష టొయోట మెగా ఎక్స్‌చేంజ్ కార్నివల్ ను హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పాత వాహనాలను ఉత్తమ ధరలకు మార్చుకునేందుకు, కొత్త వాహనాలపై ప్రత్యేక రాయితీలు పొందేందుకు ఇలాంటి ఎక్స్‌చేంజ్ కార్నివల్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఒకేచోట అన్ని సేవలు అందుబాటులో ఉండటం స్థానికులకు ఎక్కువ సౌకర్యాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంస్థలు తరచూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో హర్షా టయోటా సంస్థ అధికారులు, సిబ్బంది, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఈట్టబోయిన నర్సింహా, ఎర్ర శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు ప్రేమ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు అఖిలేష్, ఉపాధ్యక్షుడు ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల గెలుపుకై మాజీ మంత్రి వనమా విస్తృత పర్యటన

▶ **వనమాకు ఘన స్వాగతం పలికిన అభిమానులు కార్యకర్తలు**



**పాల్వంచ, విశాలభారతి:** గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీచేసిన బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకై మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్వంచ మండలంలో విస్తృత పర్యటన చేశారు. మల్లారం.ఉల్వనూరు,లక్ష్మీదేవి పల్లి,మొండికట్ట యానం బైలు ,కోడిపుంజుల వాగు, కారెగట్టు తదితర గ్రామపంచాయతీలలో వనమా పర్యటన చేయగా . వనమాకు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ,కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ..అభివృద్ధిలో కేసిఆర్ కు ఎవరూ సాటి రారని,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమైంతదని అన్నారు.మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులకు వేల ఎకరాలకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామని ,నాలుగు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికై కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు నేను కూడా సర్పంచి స్థాయి నుండే రాజకీయాల్లోకి వచ్చి 16 సంవత్సరాలు సర్పంచుగా 4 సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా ఎదిగానని వనమా అన్నారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు రైతుబంధు కళ్యాణ లక్ష్మి తులం బంగారం ... సర్పంచ్ అభ్యర్థి పూల దేవి, కోడిపుంజుల వాగు సర్పంచ్ అభ్యర్థి అజ్మీర మహేశ్వరుని మెజారిటీతో గెలిపించాలని వనమా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు,పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం సీనియర్ నాయకులు రమణ మూర్తి నాయుడు కోపరేటివ్ బ్యాంకు ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ ,మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల,జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి ,తెలంగాణ సురేష్ ,వెంకటనారాయణ, శ్రీశైలం, నరేష్ ,రాములు, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా



**ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:**

పంచాయతీ ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, టుటౌన్ సీఐ ప్రతాప్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రమణా రెడ్డి, రవి, రమాదేవి, జయసింహారెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి కోసం ప్రచారం



**మోయినాబాద్, విశాలభారతి:** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నాగిరెడ్డి గూడా గ్రామంలో ఎన్నికల సందడి పెరిగింది. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న శ్రీమతి కలిశెట్టి సంధ్య మనోజ్ కుమార్ గ్రామంలోని ప్రతి వాడలో ప్రజలను కలుసుకుంటూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యల పరిష్కారం, కాలువల శుభ్రత, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. అలాగే యువత కోసం క్రీడా వసతులు, నిరుద్యోగులకు కౌశల అభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఆమె తెలిపారు. గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకుని ముఖ్య ప్రదేశాల్లో సీసీ టీవీలు కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ప్రచార బృందం గ్రామంలో ఇంటింటి తిరుగుతూ అభ్యర్థి అభివృద్ధి సంకల్పాలను ప్రజలకు వివరించింది. స్థానికులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలియజేశారు.


## బిల్డింగ్ మీదికెళ్లి తోసి చంపేశారు

**భర్త, అత్త, మామ, ఆడపడుచులకు 7 ఏండ్లు జైలు శిక్ష**



**మల్కాజిగిరి, విశాలభారతి:** వరకట్న వేధింపులకు గురిచేసి, బిల్డింగ్ మీది నుంచి తోసి చంపిన వారికి 7 సంవత్సరాలు జైలు శిక్ష విధించింది మల్కాజిగిరి కోర్ట్. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. న్యూ బోయిన్పల్లికి చెందిన ఎన్. రాధిక అనే మహిళతో మల్కాజిగిరి, సంతోష్ నగర్ కి చెందిన సతీష్ తో గత కొన్నేండ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. నవంబర్, 1, 2015 న రాధిక భర్త సతీష్ కాల్ చేసి బట్టలు ఉతుకుతుండగా, వాంతులు రావడంతో హాస్పిటల్ కి తరలించారు. పరిశీలించిన డాక్టర్లు ఆమె అప్పటికే చనిపోయారని చెప్పారు. దానితో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. భర్త, అత్త, మామ, ఆడపడుచుల వేధింపుల వల్లనే తన సోదరి చనిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు సోదరుడు సందీప్ కుమార్. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి కోర్టుకు నిజా నిజాలు తెలిపారు. బుధవారం పరిశీలించిన మల్కాజిగిరి కోర్ట్ మొదటి నిందితునిగా భర్త నకిరికంటి సతీష్ (50), రెండవ నిందితులుగా రాధిక మామ ఎన్. సర్వేశ్వర్ రావు (73), మూడవ నిందితులారిగా ఆడపడుచు గౌరు సరితాదేవి (45) , నాలుగవ నిందితురాలిగా ఎన్. అందాలు (61) అత్తలకు 7 సంవత్సరాలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.


## ఎన్నికల ప్రచారం ముమ్మరం



**సత్తుపల్లి, విశాలభారతి:** వేంసూరు మండలం లింగపాలెం గ్రామంలో పంచాయితీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. గ్రామంలో ఎన్నికల సందడి పెరిగి, ఇరుపార్టీల అభ్యర్థులు ప్రజలను సంప్రదిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. ఈసారి పంచాయితీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ తరఫున యర్రా రమేష్, కాంగ్రెస్ పార్టీ తరఫున యర్రా సత్యనారాయణ పోటీ చేస్తున్నారు ఆయన గుర్తు ఉంగరం . ఇరువురూ గ్రామ ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యర్రా సత్యనారాయణకు గ్రామంలో విస్తృత మద్దతు లభిస్తోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు, గ్రామంలో జరుగుతున్న ప్రచార వాతావరణం పరిశీలనలో, కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థి సత్యనారాయణ ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సత్యనారాయణ ఎన్నికలకు సంబంధించి ఇంటింటి ప్రచారం చేస్తూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన, శుద్ధజల సరఫరా, రహదారి సదుపాయాల మెరుగుదల వంటి హామీలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రచార కార్యక్రమాలకు గ్రామస్తులు మంచి స్పందన చూపుతున్నారు. మరోవైపు, బీఆర్ఎస్ అభ్యర్థి రమేష్ కూడా తన వర్గాన్ని బలోపేతం చేసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ, గ్రామ ప్రజలలో కాంగ్రెస్ అభ్యర్థి పట్ల ఉన్న అనుభూతి, పార్టీ కార్యకర్తల చురుకుదనం సత్యనారాయణకు అదనపు బలం అందిస్తున్నట్లు స్థానిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, లింగపాలెం గ్రామంలో పంచాయితీ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతుండగా, ప్రజా మద్దతు దృష్ట్యా ఈసారి సర్పంచ్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్తుందనే నమ్మకంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు.

## వందేమాతర గీతంతో ఐక్యత

**పార్లమెంట్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**ఖమ్మం, విశాలభారతి:** వందేమాతర గీతం భారతీయుల ఐక్యత, గౌరవాన్ని మరింత పెంపొందిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. రాజ్యసభలో బుధవారం ఆయన వందేమాతర గీతంపై జరిగిన చర్చలో ప్రసంగించారు. బ్రీటీష్ వలస పాలకులపై మన పూర్వీకులు ఆత్మగౌరవంతో పోరాడడానికి ఈ గీతం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. భారతీయులలో దేశభక్తి మరింత పెంపొందడానికి ఊతమిచ్చిన ఈ మహోన్నత గీతానికి 150 ఏళ్ల చరిత్ర ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఊరూతలూగించిన వందేమాతర గీతం తెలంగాణ ప్రాంతానికి పాకి నిజాం పాలకులపై పోరాడడానికి ప్రేరణనిచ్చిందని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1938లో ఈ గీతాన్ని గళమెత్తి పాడిన విద్యార్థులను బంధించి తీవ్ర నిర్బంధం ప్రయోగించడంతో నిజాం రాజ్యమంతా ఉద్యమం ఉవ్వెత్తున లేవడంతో పాలకులు వణికిపోయారని వివరించారు. ఈ సందర్భంగా 1550 మంది విద్యార్థులను విద్యా సంస్థల నుంచి బహిష్కరించినట్లు గుర్తు చేశారు.



# నాపై.. రోజుకోటి పుట్టిస్తున్నారు!

# డ్యామేజ్ చేస్తున్నారు

తన గురించి సోషల్ మీడియాలో రోజుకో పుకారు పుట్టిస్తున్నారని హీరోయిన్ మీనాక్షి చౌదరి వాపోతుంది. తెలుగులో లక్కీభాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, గుంటూరు కారం, తమిళంలో 'కొలై', 'సింగపూర్ సలూన్', 'ది గోట్' వంటి చిత్రాల్లో నటించిన తమిళ ప్రేక్షకులకు దగ్గరైన ఈ నటి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్స్‌ను సపాదించుకుంది. వరుస చిత్రాలతో టాప్ పోజిషన్‌కు చేరి తమిళ, తెలుగు భాషల్లో బిజీ హీరోయిన్ అయిపోయారు. అయితే.. అదేసమయంలో ఆమెపై సోషల్ మీడియాలో రోజుకో పుకారు వస్తోంది. కొంత కాలంగా మీనాక్షి తొలి సినిమా హీరో సుశాంత్‌తో ప్రేమలో ఉందని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వార్తలు బాగా వచ్చాయి. అంతేగాక ఆపై మరోకరి ఇద్దరు ముగ్గురు హీరోలతోనూ కలిపి ఇలాంటి వార్తలు బాగా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో..ఈ వార్తలపై ఆమె తాజాగా స్పందించారు. 'సోషల్ మీడియాలో నెటిజన్లు, యూట్యూబర్స్, వెబ్‌సైట్స్ నిర్వాహకులు సెన్సేషన్ న్యూస్ కోసం ఈ తరహా పుకార్లు పుట్టిస్తూ, నా పేరు డ్యామేజ్ చేస్తున్నారు. ఇలాంటి వారికి ఇంతకుమించిన పని మరొకటి లేదు. నాకు ఏ ఒక్క హీరోతో ఎలాంటి ప్రేమ, రిలేషన్ లేదు' అని ఆమె స్పష్టం చేశారు. ఇదిలాఉంటే ఈ ముద్దుగుమ్మ నటించిన అనగనగా ఒ క రాజు సినిమా ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాట మంచి బజ్ తీసుకువచ్చింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.